జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 8 | మార్చి | 2026 ◆ పేజీలు : 4



## ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడి సొంత ఇంటి కల నెరవేరు తుంది ... - ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఖమ్మం వైరా,మార్చి 7 ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతుందని వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ అన్నారు. వైరా మండల పరిధిలోని తాడిపూడి గ్రామపంచాయతీలో అంతర్భాగమైన జింకలగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2 లో...



# విద్యాశాఖలో ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి

- పాఠశాలలోని పాత సామాగ్రిని పూర్తి స్థాయిలో తొలగించాలి
- 10వ తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి
- పరీక్షల గ్యాప్ లో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహణ
- హై స్కూల్ హెడ్ మాస్టర్,ఎం.ఈ.ఓ. లతో విద్యా శాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** విద్యాశాఖలో ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైస్కూల్ హెడ్ మాస్టర్లు, ఎం.ఈ.ఓ. లతో విద్యాశాఖపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత అధికంగా ప్రాథమిక విద్యపై ఫోకస్ పెట్టడం జరిగిందన్నారు.విద్యాశాఖ పని తీరులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల ప్రణాళిక కట్టుదిట్టంగా నిర్వహించడంతో పాటు, రాబోయే 10వ తరగతి పరీక్షలో ప్రభుత్వ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు.99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుధ్య నిర్వహణ ప్రధాన అంశంగా చేపట్టామని, ప్రతి పాఠశాలలో పనికి రాకుండా

మిగతా 2 లో...

# ఉపాధ్యాయుడు గా మారిన ఎంపీడీఓ యర్రయ్య



- పాఠశాల తరగతి గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- ఎక్కడా చెత్త కనిపించకుండా.... క్లీన్ పాఠశాలలు గా ఉండాలి.

**నేలకొండపల్లి, మార్చి 7ప్రజా జ్యోతి :** ఎంపీడీఓ యం.యర్రయ్య ఉపాధ్యాయుడు గా మారి....పాఠాలు బోధించారు...విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు...నోట్ పుస్తకాలను తనిఖీ చేశారు..బోర్డు పై అక్షరాలు వ్రాసి... విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు... వారి తో పాటు కలిసి బోజనాలు చేశారు. నేలకొండపల్లి మండలం లోని ముజ్జుగూడెం ప్రాథమిక పాఠశాలను శనివారం ఎంపీడీఓ యం.యర్రయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయుడు గా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బోర్డు పై వ్యాక్యం వ్రాసి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారి ప్రగతి సామర్థ్యాలను పరిశీలించారు. నోట్ పుస్తకాలను తనిఖీ చేశారు. బోధన గురించి విద్యార్థుల పలు విషయాలు అడిగి వివరాలు సేకరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....

మిగతా 2 లో...

# పెరుగుతున్న నేరాలు – ప్రజల్లో భయాందోళన

- లా అండ్ ఆర్డర్ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడమే




**తిరుమలయపాలెం, ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలంలో ఇటీవల నేర సంఘటనలు విపరీతంగా పెరుగుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో దాడులు, గొడవలు, దొంగతనాలు, కొన్నిచోట్ల హత్యాయత్నాలు జరుగుతున్న ఘటనలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. రోజుకో గ్రామంలో ఏదో ఒక ఘటన చోటుచేసుకుంటుండడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.అధికార పార్టీ నాయకుల డి ఫోన్ కాల్ వచ్చిందా స్టేషన్ కి, అంతే కేసు లేదు , బాధితులు ఏమైనా

మిగతా 2 లో...



# నీతి నిజాయితీకి,అభివృద్ధికి మారుపేరు తుమ్మల

- జిల్లా కాంగ్రెస్ కమిటీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అవాకులు చెవాకులు మానుకోవాలని హితవు పలికారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, పువ్వాడ అజయ్ కుమార్ భూదాన్ పేదలను కల్లబొల్లి కబుర్లతో మభ్యపెడుతున్నారని ఈ భూములపై గత ప్రభుత్వ హయాంలో కోర్ట్ లో వేశారని అట్టి తీర్పు ఈనాటికి వెలువడిందని, మాజీ మంత్రి పువ్వాడ పది సంవత్సరాలు కళ్ళు మూకొన్నావా,భూదాన్ పేదల దగ్గర గడ్డలలగా మారి వారిని మభ్యపెట్టి వారి దగ్గర డబ్బులు పోగుచేసుకొన్నారని, ఇకనైనా

మిగతా 2 లో...

# విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేసిన డాక్టర్ మట్టా

- ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 10 విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



**సత్తుపల్లి మార్చి07(ప్రజా జ్యోతి)** పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు,పరీక్షలు దగ్గరగా పడటంతో తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్,ఆశా స్వచ్ఛంద సంస్థ తరఫున పది విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు ధైర్యంగా రాయాలని, ఏకాగ్రత పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించుకోవాలని, మనందరి కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉన్నదని,విద్యార్థి దశలోనే మంచిగా చదివితే భవిష్యత్ బంగారుమయం అవుతుందని,విద్యార్థులకు ధైర్యాన్ని అందించారు. పరీక్షల సమయాల్లో ఎటువంటి ఇబ్బంది ఉన్నా, ఉపాధ్యాయు లని అడిగి మీకున్న ఇబ్బందులను వారికి తెలియజేసి, క్లియర్ చేసుకోవడం వలన పరీక్షలు మంచిగా రాయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మి,ఎం.ఈ.ఓ నక్కా రాజేశ్వర రావు,మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, వార్డు కౌన్సిలర్లు రాంబాబు,బండారు శరత్ చంద్ర, జగన్నాథం శ్రీను, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులు గా డాక్టర్ కాపా మురళి కృష్ణ

- ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులుగా డాక్టర్ కాపా మురళి కృష్ణ కు నియామక పత్రం అందజేసిన



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అద్యక్షులు రాజీవ్ రెడ్డిఈ సందర్భంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ డాక్టర్స్ సెల్ జిల్లా అద్యక్షులు గా నియమించిన తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అద్యక్షులు రాజీవ్ రెడ్డికి,నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి ,శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్, మట్టా రాగమయి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ లకు ధన్యవాదాలు,కృతజ్ఞతలుతెలిపారు.కాంగ్రెస్ పార్టీ పటిష్ట పరచేందుకు అహర్నిశలు కృషి చేస్తానని, పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా పాటు పడతానని,కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, నాయకులు శ్రీకాంత్, కిషన్ లు పాల్గొన్నారు.

## బాలికల కాలేజీ,ఉర్దూ పాఠశాల భవనం కోసం స్థల పరిశీలన

- రెహానా కమల్



**సత్తుపల్లి మార్చి07(ప్రజా జ్యోతి )**పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల, ఉర్దూ పాఠశాల నందు నూతన భవనాలు నిర్మించేందుకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంజూరు చేయించగా, స్థల పరిశీలన కోసం డాక్టర్ మట్టా, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ కమల్ శనివారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల తోడ్పడుతుందని, విద్యా విషయం లో విద్యార్థులకు మంచి సౌకర్యాలు సదుపాయాలు,మెస్ ఛార్జీలు ఉన్నాయని, స్థల పరిశీలన చేసిన తర్వాత బిల్డింగ్ నిర్మించి, విద్యార్థులకు మంచి సౌకర్యాలు అందించాలని తెలిపారు. ఆమె వెంట తాసిల్దార్ లక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి అధ్యాపకులు ఉన్నారు.

## డిజిటల్ పంటల సర్వే ను శరవేగంగా పూర్తి చేయాలి

- కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్



**నేలకొండపల్లి, మార్చి 7 ప్రజా జ్యోతి :**డిజిటల్ పంటల సర్వే ను శర వేగంగా పూర్తి చేయాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం. సతీష్ సూచించారు. మండలం లోని ముజ్జుగూడెం, బైరవునిపల్లి లో పంటల సర్వే నమోదు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వాలంటీర్ల కు పలు సూచనలు చేశారు. స్థానిక రైతు పోలంపల్లి నాగేశ్వరరావు నూతనంగా సాగు చేస్తున్న డాన్ 75 అనే వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పాలేరు డివిజన్ లో డిజటల్ పంటలు సర్వే ను సకాలంలో పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పంటల నమోదు ను ఎప్పటికప్పుడు ఏవోలు పర్యవేక్షించాలని. సూచించారు. వరి పంటలలో తెగుళ్ల పై అప్రమతంగా ఉండాలని "సూచించారు. అనంతరం రైతు వేదిక లో చెత్త చెదారం ను తొలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, వ్యవసాయ విస్తీరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఏ.ఎస్.ఈ.ఓ కు గాయాలు

- తక్షణమే స్పందించిన డి.సి.హెచ్.ఎస్ రాజశేఖర్ గౌడ్



**సత్తుపల్లి మార్చి07(ప్రజా జ్యోతి)**సత్తుపల్లి సోషల్ వెల్ఫేర్ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్ బాలకృష్ణ తన విధులు నిమిత్తం వైరా వైపు వస్తుండగా,తనికెళ్ల వద్ద రోడ్డు ప్రమాదంలో శనివారం గాయపడ్డారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న డిసిహెచ్ఎస్ కేశగాని రాజశేఖర్ గౌడ్ వెంటనే స్పందించి, గాయపడిన బాలకృష్ణ స్వయంగా వైరా ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. డి సి హెచ్ ఎస్ సమయోచిత స్పందనతో,గాయపడిన అధికారికి వెంటనే చికిత్స అందించడం వలన, స్థానికులు, సహచరులు ఆయనను అభినందించారు.

## మిస్టు కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**సత్తుపల్లి మార్చి07(ప్రజా జ్యోతి):**స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు మిస్టు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కళాశాలలోనే వివిధ విభాగాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలకు "విద్యా మరియు ఆరో గ్యం" అనే అంశంపై సత్తుపల్లి పట్టణ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ బి. స్నిగ్ధ సెమినార్ కార్యక్రమం నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆరోగ్యవంతమైన మరియు విద్యావంతులైన మహిళలతోనే సమాజ ప్రగతి ఆధారపడి ఉందన్నారు.అందువలన బాలికలు బాల్యం నుండి తల్లిదండ్రులు పడే కష్టాన్ని గుర్తించి ఒక నిర్దిష్ట ప్రణాళికతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.అదే విధంగా మొబైల్స్ ని సాంకేతిక అవసరాలకు మాత్రమే వినియోగించాలన్నారు. ఎక్కువ పుస్తక పఠనం, లేఖనం ద్వారా మాత్రమే మనం చదివిన విషయాలు ఎక్కువ రోజులు గుర్తుంటా యి అన్నారు. అదేవిధంగా యోగా సాధన ద్వారా,శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. అదేవిధంగా నేటి పోటీ ప్రపంచంలో మహిళలు పురుషుల తో సమాన స్థాయిలో టెక్నాలజీతో కూడిన సాటికల్స్ నేర్చుకొనుట ద్వా రా ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో వారితో సమాన స్థాయిలో కొలువులు సాధించవ చ్చు అన్నారు. అందువలన బాలికల క్రమశిక్షణతో చదివి మన దేశం గర్వించే ఎందరో శక్తివంతమైన మహిళల స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.తరువాత మిస్టు వుమెన్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు అతిథిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఉదయ్ కిరణ్ భార్గవ్, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వీ. రామచంద్ర రావు,మిస్టు ఉమెన్స్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ టి. పద్మజ్యోతి వెల్ఫేర్ కమిటీ సభ్యులు కే. నిరోషా, కే సుజాత, సి.హెచ్. పావని, రమ్యశ్రీ, మిగిలిన సభ్యులు, వివిధ విభాగాల మహిళా అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనతో గ్రామాల అభివృద్ధి

**నేలకొండపల్లి, మార్చి 7 ప్రజా జ్యోతి:**ప్రజాపాలన..ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మంగాపురంతండా సర్పంచ్ ధీరావత్ అశోక రాణి పేర్కొన్నారు. శనివారం రెండో రోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. 99 రోజుల పాటు జరిగే అభివృద్ధి కార్యక్రమాలతో పల్లెలు రూపురేఖలు మారనున్నాయని అన్నారు. గ్రామాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, ఉప సర్పంచ్ డి.నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, వార్డు 'సభ్యులు, సిబ్బంది. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక.. విజయవంతం చేయాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం వైరా, మార్చి 7 ప్రజా జ్యోతి :** వైరా మున్సిపాలిటీలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సుడిగాలి పర్యటన చేశారు. శనివారం ఆయన వైరాలో పర్యటించి వార్డుల్లో ఉన్న మురికి కాలువలను పరిశీలించారు. మార్చి 15వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకొని, పూర్తి చేయాలన్నారు.వైరా, కొణిజర్ల మండలాలలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొని పారిశుద్ధ్యం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వైరాపట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరచి, ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైరా మండలం కేంద్రంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డా. కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజాపాలన



ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఆంగన్‌వాడీ కేంద్రాలు, వార్డులలో పేరుకపోయిన చెత్త, పిచ్చి మొక్కలు, రోడ్డు ప్రక్కన డ్రెయినేజీ మురుగు తొలగించే పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. శిధిలావస్థలో ఉన్న అంగన్ వాడీ కేంద్రం కు నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం వైరాలో 100 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన హెల్త్ కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వస్తే, పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం తో ఒక సవాలుగా స్వీకరించి విజయవంతం చేయాలని అన్నారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన అంశాలు పూర్తయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమం ద్వారా 99 రోజులకు ముందు, 99 రోజుల తర్వాత ఖచ్చితమైన ప్రత్యేక మార్పు కనబడే విధంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. గ్రామ సభల ద్వారా ప్రజల నుండి వచ్చే వినతులను స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందుకున్న వారి వివరాలను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కలెక్టర్ తన పర్యటనలో కొనిజర్ల మండలం పెద్దగోపతి లో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైరా పురపాలక చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా అధికారిణి వెల్పుల విజేత, తహసీల్దార్లు సురేష్, అరుణ, ఎంపిడివో సక్రునాయక్, వైరా మున్సిపల్ కమీషనర్ గురులింగం, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యమా? ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

- మేజర్ పంచాయతీ కందుకూరులో అట కెక్కిన పరిశుభ్రత



**వేంసూర్ మార్చి 7 ప్రజాజ్యోతి:** వేంసూర్ మండలంలో కందుకూరు గ్రామం మెజారిటీ ప్రజలు ఉన్న పంచాయతీ 5000 పైగా ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారు ప్రభుత్వ కళాశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆరోగ్య ఉపకేంద్రం ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలో అభివృద్ధి కలిగిన గ్రామం ఇక్కడ ప్రజలు అన్ని రంగాలలో ప్రావీణ్యం కలిగిన వారు ప్రతి రోజు 10 ప్రవేటు బస్సులు హైదరాబాద్ కు ప్రయాణం కొనసాగిస్తాయి అన్ని ఉన్న ఇంత గొప్ప గ్రామంలో మాత్రం పరిశుభ్రత అట కెక్కిందనే చెప్పాలి కొన్ని నెలలు క్రితమే ఇక్కడ అనేక మంది ప్రజలు జ్వరాలతో చనిపోయిన విషయం మనకు తెలిసిందే మరల ఇప్పుడు అదే ప్రమాదం పొంచి ఉంది ప్రజలకు స్వచ్ఛమైన నీరు అవసరం సగం వ్యాధులు త్రాగేనీరు కలుషితం అవటం వలన వస్తున్నాయి ప్రజలకు సరఫరా అయ్యే నీటిలో డ్రైనేజి వాటర్ కలవటం వలన ప్రజలు ఆరోగ్యం పాడైపోయే ప్రమాదం ఉంది అధికారుల నిర్లక్ష్యం ప్రజలు ప్రాణాలకు అపాయంగా మారె ప్రమాదం ఉంది సరైన డ్రైనేజి వ్యవస్థ లేదు ఇటీవల కాలంలో సెంటర్లో ఒక ఇంటి యజమాని వాడుతున్న నీటిని రోడ్డుపై వదిలేస్తుందటంతో సదరు వ్యాపారి చాలా ఇబ్బందిపడ్డాడు ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో సరఫరా అవుతున్న నీటికి ఎటువంటి డ్రైనేజి నీళ్లు కలవకుండా చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుకుంటున్నారు కందుకూరు గ్రామానికి ఒక మంచి డ్రైనేజి వ్యవస్థ అవసరం అని గ్రామపెద్దలు కోరుతున్నారు.

## జిల్లా,మండల,పట్టణ, గ్రామ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఏ ఐ సి సి ఇంచార్జి మీనాక్ష్మినటరాజన్, టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏ ఐ సి సి కార్యదర్శులు సచిన్ సావంత్,పెరుమాళ్ విశ్వనాథన్ ల సూచనల మేరకు జిల్లా లోని మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు,పొంగులేటి శ్రీనివాస రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు,శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి లతో సంప్రదించి మార్చి 15 వ తేదీ లోపు జిల్లా కమిటీలను,మండల అధ్యక్షులను, మార్చి 25 వ తేదీ లోపు మండల, పట్టణ కమిటీలను, ఏప్రిల్ 30 వ తేదీ లోపు గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు,పట్టణ, గ్రామ వార్డ్ అధ్యక్షులు, ప్రతి బూత్ కి బూత్ లెవెల్ ఏజెంట్లను ఇద్దరి చొప్పున ఏర్పాటు చేస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు,అదే విధంగా ఈ కమిటీల ఏర్పాటు తర్వాత శిక్షణా తరగతుల కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.

## ప్రధాన వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మూడవ డివిజన్ కు చెందిన మేకల యాదగిరి– ఎల్లమ్మ దంపతుల కుమార్తె, మేకల భవాని, ప్రధాన వేడుకకు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి హాజరై కాబోయే నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మొక్కల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన



**ఖమ్మంరూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురంమున్సిపాలిటీ 31వ వార్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కల సంరక్షణపై విద్యార్థులకు శనివారం అవగాహణ కల్పించారు.ఈ కార్యకమానికి సీక్రెట్ ఆఫ్ నేచర్ సంస్థ నిర్వాహకుడు దుశ్చర్ల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనను పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అలాగే పదవతరగతి విద్యార్థులకు మాజీ ఎస్ఎంసి చైర్మన్ నారపాటి రవి తన సొంతం డబ్బులతో పరీక్షా సామాగ్రిని ఎస్ఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఇప్పించారు. ఈ కార్యక్రమంలో డిస్టికాఫారెస్ట్ ఆఫీసర్ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు గడ్డయ్య, లలిత తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

- 108 సిబ్బంది సి.పి.ఆర్ చేసినా దక్కని ప్రాణాలు



**సత్తుపల్లి మార్చి07(ప్రజా జ్యోతి):** గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన,మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం, అంబేద్కర్ నగర్ కు చెందిన పాలకుర్తి ఆదాము (55) గుండెపోటు వచ్చి అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. 108 సిబ్బందికి సమాచారం అందించటం వలన,ఈఎంటి గొల్లమందల కృష్ణ,పైలెట్ ఎకాంత్ లు సిపిఆర్ చేస్తూ, ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. మెరుగైన వైద్యం అందించినా ఫలితం లేకపోవడం వలన అప్పటికే వ్యక్తి మృతి చెందినాడు. 108 సిబ్బంది ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయేసరికి, అప్పటికే చేజారి మృతి చెందినారు. వారు చేసిన సేవలను చూసి పలువురు, ప్రోగ్రాం మేనేజర్ నజరుద్దీన్, అభినందించారు.

## పరీక్షా సామాగ్రి అందజేసిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దవెంకటగిరి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పరీక్షా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డా స్రవంతి మాట్లాడుతూ పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న ముప్పై మంది విద్యార్థినీ, విద్యార్థులకు ట్రస్ట్ తరపున పరీక్షా సామాగ్రిని అందించడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు అడిగిన వెంటనే అవసరమైన సామాగ్రిని సమకూర్చడం ద్వారా ట్రస్ట్ సేవా భావాన్ని చాటుకుందని అన్నారు.గతంలో కూడా పాఠశాల గ్రంథాలయానికి కుర్చీలు సమకూర్చిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థులకు ప్రోత్సాహాన్ని కలిగిస్తాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, వరలక్ష్మి, రమేష్, కృష్ణకుమారి, లక్ష్మణ్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో అట్టహాసంగా ప్రారంభమైన మహిళా చైతన్య సదస్సు

**మధిర ప్రజా జ్యోతి** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నేడు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాంతీయ కార్యాలయం మధిర నందు యుటిఎఫ్ మండల కార్యదర్శి జిబిఎంఎస్ రాణి అధ్యక్షతన జరుగుతున్న మహిళా చైతన్య సదస్సుకు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం ముఖ్య అతిథులుగా హాజరై మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

